

# నేల తల్లి నవ్వింది

భాస్కరస్వర్ణాంబ

కిటికీలో నుండి చూస్తున్న నాకు ఆ దృశ్యం ఆశ్చర్యం కలిగించింది

అయినా ఒక్క నిమిషం అనుమానించాను 'వాడివునా కాదా ?' అని ... వెంటనే బైనాక్యులర్స్ తెప్పించుకుని చూశాను.

సందేహంలేదు. రంగయ్యే

వాడిచేతిలో ఐదురూపాయల కాగితాలు స్పష్టంగా కనబడుతూంటేనే...

వెంటనే శ్రీమతిని కేకేశాను.

ఆవిడవచ్చింది. ఏమిటండీ కంగారూ ? అంటూ

"అటుచూడు భవానీ రంగయ్య లంచం తీసుకుంటున్నాడు.'

నా చేతిలో బైనాక్యులర్స్ ఆవిడచేతికిచ్చాను. ఆవిడ చూచి ఆశ్చర్యపోయింది.

వెంటనే సందేహం వెలిబుచ్చింది.' అది లంచమని మీ కెలా తెలుసూ అని.

'ఇవ్వాళ ప్రొద్దున రంగయ్య నా దగరకువచ్చి డబ్బు కావాలన్నాడు. వాడి అల్లుడికి జబ్బు చేసిందనీ, మందులు కొనాలనీ, చెప్పాడు. ప్రతి నెలా యిది మామూలే. డబ్బుతీసుకెళ్ళడం, త్రాగుడుకు తగలెయ్యడం —అంచేత వాడు చెప్పింది నే నమ్మలేదు. పని చిరాకులో వుండి, వాణ్ణి గదిరించి పొమ్మన్నాను. తర్వాత కాసేపటికి కంట్రాక్టర్ సూరయ్య వచ్చాడు. అతని బిల్స్ అర్జెంట్‌గా ఎంపాలట! ఏదో తమ దయ "— అంటూ ఏమేమిటో నసిగి, మెల్లగా జేబులోనుండి ఒక చిన్న పేకెట్ తీసి నా టేబుల్‌పై పెటాడు! నాకర్థమైంది అదేమిటని అడిగాను కాస్త సౌమ్యంగానే. అతడు పేకెట్ విప్పి వాచ్ చూపిస్తూ,

'తమరి రిస్ట్‌వాచ్ చెడిపోయిందన్నారుగా అది రిపేరుకు పంపినా బాగువవకపోవచ్చు. ఇది మంచి ఫారిన్ వాచ్" అంటూ ఏవేవో ఏకరువు పెట్టాడు.

'ఓహో! నా ప్లేస్‌లో ఇంతకుముందు ఇక్కడున్న వ్యక్తికి లంచాలిచ్చే అలవాటు కాబోలు సంప్రదాయం పోగొట్టగూడదనుకున్నాడులా వుంది' అనుకుంటూ నేను అక్కడినుండి లేచి వచ్చేశాను. అతనూ వచ్చాడు.

అప్పుడిలా చెప్పాను.

"మీ బిల్లు సాధ్యమైనంత త్వరలో పంపుతాను. దయచేసి ఇలాంటి బహుమానాలు ఎప్పుడూ తేకండి. వెంటనే అది తీసికెళ్ళండి -" అని.

ఇప్పుడు ఆ సూరయ్యే రంగయ్యకు డబ్బిస్తున్నాడు. అంటే నన్ను బుట్టలో వేసుకొమ్మని ప్రబోధిస్తున్నాడన్న మాట! పైగా నా వాచ్ రిపేరుకు వెళ్ళిన సంగతి రంగయ్యే వాడికి చెప్పివుంటాడు. ఇడియట్. వాడి పని చెబుతాను ."

నాకోపం వచ్చినప్పుడు మౌనంగా అక్కడి నుండి వెళ్ళిపోవడం భవానికిఅలవాటు. ఇప్పుడూ అదే చేసిందావిడ. వెంటనే నేను గబగబా ఆఫీస్ దగ్గిరికెళ్ళి రంగయ్యను కేకేశాను.

'ఎంతిచ్చాడేమిటి రంగయ్యా?..."

నా ప్రశ్న కొరడాదెబ్బలా తగిలింది రంగయ్యకు.

అతడు తడబడ్డాడు నా ముఖంలోని కాఠిన్యం చూచి.

"బాబ్బాబు .. ఏదో ..అవసరం అనిఅడిగాను క్షమించండి — మళ్ళీ ఇచ్చేస్తాను.—"

రంగయ్యా అబద్ధాలు చెప్పేవాళ్ళంటే నాకసహ్యం. నా క్రింద, లంచాలు తీసుకునే వాళ్ళు పని చేయడం నేను సహించలేను. నిన్నుగూర్చి ఇప్పుడే పై అధికారులకు రాసిస్తాను. ఉద్యోగం వదులుకోవడానికి సిద్ధంగా వుండు. ఇక నీవు వెళ్ళవచ్చు—" అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా ఇంటికొచ్చేశాను కోపంగా!

* * *

నేను రాసిన రిపోర్ట్ ఫలితంగా లంచం తీసుకున్న నేరానికి రంగయ్య ఉద్యోగం ఊడింది.

ఆఫీస్‌లో అందరికీ నేనంటే హడలెత్తిపోయింది. చేయి తడి చేయనిదే పని చేయని వాళ్ళంతా చాల ఇబ్బందిగా ఫీలవుతున్నట్టున్నారు. అక్కడక్కడా నా డిసిప్లిన్ గురించి మంచిమాటలూ, చెడ్డ మాటలూ వింటూనేవున్నాను అడపాదడపా!

అవాళ హఠాత్తుగా పోస్ట్‌లో ఉత్తరం వచ్చింది మాపై ఆఫీసర్ కాంపువస్తున్నట్టు. ఆయన కొద్ది రోజుల క్రిందట వచ్చి వెళ్ళాడని విన్నాను.

మళ్ళీ ఎందుకొస్తున్నట్టో అనుకున్నాను. గెస్ట్ హౌస్ రెడీ చేయించమని కూడ అందులో వుంది.

మేమున్న ఊరినుండి పదిమైళ్ళు వెళ్ళాలి స్టేషన్‌కి. ఆరోజు ఆఫీసర్‌గారు వచ్చేరోజు. వ్యాన్ తీసుకుని వెళ్ళాను స్టేషన్‌కు.

మా అసిస్టెంట్ మూర్తి ఏవేవో ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వబోయాడు. ఆఫీసర్‌ని రిసీవ్ చేసుకోవడంలో నేను వినిపించుకోక పోవడంతో మానేశాడు.

స్టేషన్‌కి వెళ్ళేక ట్రైను లేటని తెలిసింది. మూడు గంటలసేపు కూర్చున్న తర్వాత ట్రెయిన్ వచ్చింది. కానీ, ఆఫీసర్‌గారు మాత్రం రాలేదు.

నాకు చాలా కోపం వచ్చినమాట వాస్తవం. ఆ రోజు పనంతా వృథా అయింది. ఆఫీస్‌లో ఏ ఫైలూ కదల్లేదు. ఆ రోజు రాలేని పెద్దమనిషి వస్తున్నట్టు ఎందుకురాయాలి ?

ఇంతమంది అతనికోసం వెయిట్ చేసి వెళ్ళారంటే అదొక డిగ్నిటీ కాబోలు పైగా ప్రోగ్రామ్

కాన్సిల్ చేస్తున్నట్టు ఒక కమ్యూనికేషన్ పంపలేదు. ఇలా పనులు జరిగితే యిక దేశం ఎప్పటికి బాగు పడేట్టు? నా ఆలోచనలు నాలో వుండగానే ఆరోజు రాత్రిలో కలిసిపోయింది.

మరునటి రోజు ఉదయం నేను క్యాంప్ వెళ్లాల్సి ఉంది. ఆ రోడ్డు అత్యవసరంగా పూర్తి కావల్సి వుంది. ఎన్నో నేళ్లుగా వెనుకబడి వున్న పని అది. ఆ మారుమూల గ్రామానికి బయట ప్రపంచానికి సంబంధం కల్గించే సాధనం ఈ రోడ్డే. ఆ రోడ్డు పూర్తయితే నేనిక్కడ జాయిన్ అయిన తర్వాత ప్రారంభించిన పనుల్లో మొదటి ఐటం పూర్తయి నట్టు.

నా క్యాంపు విషయం తెలిసి మూర్తి వచ్చాడు. అతను కాస్త ఆశ్చర్యంగా అడిగాడు. "ఇవాళ స్టేషన్‌కి వెళ్ళాలి కదండీ?" అని.

నేను ముఖం చిట్లించాను.

"ఇవాళవస్తానని ఆయన రాలేదుగా!" అన్నాను.

కానీ ఇది మామూలే నట! వస్తానన్న రోజు రాకపోవడం, అందరూ స్టేషన్‌కి వెళ్ళి ఊరేగింపు చేసి వచ్చాక, మరురోజు వస్తాట!"

కానీ నా కిది మామూలు కాదు. ఇవాళ కాంప్ వెళ్ళాలి నేను. మనం వుద్యోగంచేసేది ప్రజాక్షేమం కోసం. ఆఫీసర్ల అవసరాలకు కాదు" అన్నాను.

నా మాటలకు అతను దిమ్మెర పోయాడు.

* * *

ఆరోజు రాత్రి క్యాంప్‌నుండి ఇంటికి వచ్చాక తవాం కబురందించింది. ఆఫీసర్‌గారు వచ్చినట్టు.

నేను లేనన్న సంగతి తెలిశాక ఏమనుకుని వుంటారో నని ఆలోచిస్తూ, వారి దర్శనార్థం గెస్ట్ హౌస్‌కి వెళాను

అక్కడికి వెళ్లాక నేను ఒక విషయం గమ నించి ఆశ్చర్యపోయాను.

ఆఫీసర్ ఒక్కడే రాలేదు కాంప్‌కు! వారి శ్రీమతి, వారి సంతానమూ, పరివారమూ, అందరూ ఉన్నారు.

తర్వాత తెలిసింది: ఆఫీసర్‌గారి ముఖ్యోద్దేశం క్యాంప్ కాదనీ, సమీపంలో ఉన్న పుణ్యక్షేత్రంలో జరుగుతున్న వారి బంధువులింట్లో వివాహానికి వెళ్ళడమనీ; ఆ ఖర్చులు కాంప్ ఖర్చుతో కలిపేసి టి. ఎ., డి. ఎ. మూటకట్టుకున్నారనీ —

నే వెళ్ళేసరికి గెస్ట్‌హౌస్‌లో మంది మార్బలమూ విందు వున్నారు. ఆఫీసర్‌గారి సంతానం తోటలో ఆడుకుంటున్నది

లోపలిగదుల్లోనుండి సన్నగా సంగీతం వినబడు తోంది.

నేను ఆఫీసర్‌గారున్న గదిలోకి అడుగు పెట్ట బోతుంటే కంట్రాక్టర్ సూరయ్య నా కెదురు వచ్చాడు లోపలినుండివస్తూ.

నా వైపు అదోలాచూచి అతను ముందుకు సాగి పోయాడు.

ఆఫీసర్ నన్నుచూచి చిరునవ్వు నవ్వి 'కూర్చోండి' అని కుర్చీ చూపించాడు

తర్వాత కాస్సేపు సంభాషణ సాగిపోయింది.

"మీరు క్రొత్తగా చేరారనుకుంటాను ఉద్యోగంలో." ఆఫీసర్ సిగరెట్ వెలిగిస్తూ అడిగాడు.

"అవునండీ, ఇదేనా ఫస్ట్ అపాయింట్‌మెంట్."

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## సూక్ష్మగ్రాహి!


ఏ రుతువుకు ఆ వేషంవేసే జంతువు సాలీడు. వర్షాకాలంరాగానే అది అజ్ఞాత వాసానికి వెళ్తుంది. అది గూళ్ళు అల్లుతున్నదంటే ఆహ్లాదకరమైన వాతావరణానికి అదిసూచన.

## సంగీతం చెట్లు!

హాంపీరోను, రామప్పదేవాలయంలోను సరిగమలు పలికే రాళ్ళున్నాయి. అలాగే వృక్షాల్లోకూడా సంగీతంపలికేవి వున్నాయి. సోవియట్ యూనియనులో ఆర్కేంజెల్‌స్క్ అరణ్యాల్లోను, కకేషియన్ పర్వతశ్రేణుల్లోను సంగీతస్వరాలు పలికే వృక్షాలు కనిపిస్తాయి. వాటిలో 'స్ప్రూస్' జాతి చెట్లకర్ర మంచిపియానోలు, వీణెలు తయారుచెయ్యటానికి, కకేషియన్, లేక, ట్రాన్స్ - కార్పేథియన్ ప్రాంతంలో వుండే 'హార్న్ - బీమ్' చెట్ల కర్రలు హార్పులూ, పెద్దపియానోలు తయారుచెయ్యటానికి పనికివస్తుంది. బీచ్ చెట్ల కర్ర గిటార్లు చెయ్యటానికి ఉపయోగ పడుతోంది.


వీటికా 100-120ఏళ్లన్న వృక్షాలనువిపుడుచ ఎన్నుకుని వాటి కలపతో సంగీత సాధనాలను తయారుచేస్తారు. అటువంటి సంగీతం కలపను ఏటా రెండులక్షల ఘనపుమీటర్లదాకా సోవియట్ యూనియన్ ఉత్పత్తి చేస్తున్నదనీ. దానిలో ఎక్కువభాగం విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నదనీ, తెలుస్తున్నది.

మనదేశంలో వీణలను ఫిడేళ్ళనూ తయారు చెయ్యటానికి చేవదేలిన పనసచెక్కను వాడుతారన్న విషయం పాఠకులకు తెలిసివుంటుంది



## చేపల్లో నిరశనవ్రతులు

కొన్ని నెలలపాటు నిరశనదీక్ష చెయ్యగల చేపలున్నాయంటే మీరు నమ్ముతారా? జాండర్ రకంచేప 62 రోజులపాటు నిర



శనం చెయ్యగలదు. మామూలు నదుల్లో దొరికే 'కూషియన్' రకంచేప నీరు 293 రోజులు ఈల్ రకంచేప 481 రోజులు నిరశనదీక్ష పూనగలవు. అంటే సంవత్సరం పైగా, ఏకబిగిన, నిరాహారదీక్ష పూనగలవన్న మాట!

## దేవ - పైన్‌చెట్లు!

మనదేశంలో రావిచెట్టూ, వేపచెట్టూ కలిపి పెంచి, పెండ్లికోసం వాటిని పెంచే ఆచారం వుంది. అయితే అవి ఒకదాన్నొకటి అల్లుకొని, పెరుగుతాయేగాని రెండూ కలసిపోయి, రెండులక్షణాలూ కలిగిన ఒకే చెట్టే అయిపోవు

కజక్‌స్తాన్‌లో, దేవదారు - పైన్‌చెట్లను రెండింటినీ అంటుకట్టి, దేవ - పైన్ చెట్టునొకదాన్ని వృక్షశాస్త్రజ్ఞులు రూపొందారు. మామూలుగా దేవదారు పెరిగి పెద్దదై విలువైన కలపనివ్వటానికి, రుచికరమైన పళ్ళు పండటానికి 30 ఏళ్ళపైగా పడుతుంది. ఇప్పుడీ కొత్తప్రయోగంవల్ల కొద్దిసంవత్సరాల్లోనే దేవదారుపళ్ళు లభిస్తున్నాయి

సమర్పణ: "రాజేష్"

"సిగరెట్ తీసుకోండి. నా ఎదురుగా కాల్చినా పరవాలేదు."

'నో, థాంక్యూ! నా కలవాటులేదండీ.'

'చూడండి. మీకు అనుభవం తక్కువకాబట్టి చెబుతున్నాను. మీరు ఆ రోడ్డు త్వరగా ముగించేయాలని చూస్తున్నారటగా! అంత తొందరపడ్డ అవసరం లేదు. మనం తాపీగా పనులు చేయాలి. అందులోని సాధకబాధకాలు మీకు తెలీకపోవచ్చు'

"ఫర్ ఎగ్జాంపుల్. ఈ ప్రాంతాల్లో మీరు చేయవలసిన పనులన్నీ గవర్న్‌మెంట్ వారిచ్చిన సమయంకన్నా ముందే ఫినిష్ చేశారనుకోండి. మిమ్మల్ని వెంటనే మరో చోటికి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఒకచోట సెటిల్ అయ్యాక మళ్ళీ మళ్ళీ వెంట వెంటనే స్థలం మారుతూవుండటమంత చిరాకు మరోటి వుండదు. వింటున్నారా ?—"

ఆకాశవాణి, వార్తలు మీరు వింటున్నారు అన్న రేడియో వార్తల ధోరణిలో వున్నాయి వారి మాటలు.

'పరవాలేదండీ. నాకు పిల్లలు కూడా లేరు వాళ్ళ చదువులు పాడైపోతాయి ట్రాన్స్‌ఫర్‌వల్ల-అనుకోడానికి. ప్రజల డబ్బుతో మనం పని చేస్తున్నాం. న్యాయంగా పని చేయడం మంచిదని నా అభిమతం. మీరు మరోలా భావించకండి"

'ఓహో! మీరు చాల స్వతంత్ర భావాలను కుంటాను ?. అన్నట్టు ప్యూన్ రంగయ్యని మీరు తీసేయిందారని విన్నాను ?

తెలిసిన విషయాన్ని గూర్చే మళ్ళీ నన్ను ప్రశ్నించడంతో ఆయన అభిప్రాయం నా కర్థమైంది

'లంచం తీసుకున్న నేరానికి వాడు తగిన శిక్ష అనుభవించాడు. నేనేం చేయనండీ గవర్న్‌మెంట్ రూల్ ప్రకారం నడవాలిగా '

అవునవును యు ఆర్ కరెక్ట్ ' - ఇంతలో ప్యూన్ వచ్చి ఎవరో వచ్చారని చెప్పివెళ్లాడు.

నన్ను చూసి, ఆప్టిమిస్ట్ అంటూ ఆఫీసర్ వెలుపలికి వెళ్ళాడు అన్నడు కానీ నా కంట పడలేదు. ఓ మూల టేబిల్‌పై ఉన్న రిస్ట్‌వాచ్ అది సూరయ్య నాకు బహుమానంగా యివ్వదలచినదే. సందేహం లేదు! సూరయ్య మళ్ళీ ఇక్కడ కూడా ఈ పని చేస్తున్నాడా? ఈయన అందుకుంటాడా? ఒకవేళ ఈయనకు తెలీకుండా ఇక్కడ పెట్టి వెళ్ళేడేమో సూరయ్య? - ఇలా ప్రశ్నలు నా బుర్రలో నాట్యం చేస్తూండగానే ఆఫీసర్‌గారు లోపలికి వచ్చారు. ఆ వచ్చిన నూతన వ్యక్తి నాదగ్గిరికి రావడంతో నేను సెలవు తీసికొని వచ్చేశాను

* * *

మరునటి రోజు గెస్ట్‌హౌస్ వెళుతూండగా మా అసిస్టెంట్ మూర్తి, అతని శ్రీమతి అక్కడినుంచే వస్తూ నా కెదురుపడ్డారు. నే నాశ్చర్యపోయాను

'మీ ఆవిడకు ఆఫీసర్‌గారి శ్రీమతి బంధువా? అన్నాను కుతూహలం ఆపుకోలేక, కాదట ఆఫీసర్‌ని మంచి చేసుకోవాలంటే వారి అర్ధాంగిని ముందు మెప్పించాలిట! అందుకని వాళ్ళు ఇక్కడికి వచ్చినప్పుడల్లా ఆయన భార్యను - అంటే ఆఫీసరమ్మను - ఇంటికి తీసికెళ్ళి (భోజనాలు క్యారియర్లతో మామూలుగా వెడతాయి ప్రతిపూటా) బొట్టూ కాటుకా పెట్టి చీరా, రవికలగుడ్డ సమర్పించుకుంటారుట!

ఆ చీర ఎంత ఖరీదుగలదైతే అంత మంచిది క్రింది ఉద్యోగికి!

ఆవిడ ప్రసన్నురాలైతే వాడి దుష్ట గ్రహాలన్నీ తిరిగి పోయాయన్నమాటే

ఆఫీసర్‌ని ప్రసన్నం చేసుకోవడంలో గల మార్గాలు కొల్లలు.

ఆఫీసర్ పిల్లల్ని చేరదీసి వాళ్ళని ఆయన ఎదురుగా ముద్దుపెట్టుకుని (వాళ్ళు నల్లగావుంటారు. ఎప్పుడూ ముక్కులో చీమిడి కారుతూ వుంటుంది అవన్నీ చూడకూడదు.) 'మా ఆయనే మా తండ్రే' అని వాళ్ళకి మంచి బొమ్మలూ బొమ్మల పుస్తకాలూ బహుమానాలూ కొనిపెట్టి వాళ్ళని ఆయన ఎదురుగా పొగడటం ఒకటి. కాంపు 4, 5 రోజులైతే, 'సార్ పిల్లల్ని సినిమాకి తీసికెడతానండీ. పాపం సరదాగా నాతోవస్తారు' అని వాళ్ళు ఎంత అల్లరి చేసినా భరించి చిరునవ్వు ముఖంతో వాళ్ళని ఆఫీస్ వ్యాన్‌లో సినిమాకు దాంక్లాస్ టికెట్టుకు తీసికెళ్ళడం మరోటి (అసలు వీళ్ళెవారూ వీళ్ళ పిల్లల్ని. భార్యని సినిమాకు తీసికెళ్ళరుట. తాము వెళ్ళాల్సివచ్చినా సెకండ్‌షోకే-అప్పటికి పిల్లలు నిద్రపోతారు కాబట్టి. ఫ్రెండ్స్‌తో వెడతారు. భార్య యిరుగింటి వాళ్ళతోనో పొరుగింటివాళ్ళతోనో తక్కువ టిక్కెట్టుకు వెడుతుందిట.)

తరువాత మోక్షమార్గంలో చివరి మెట్టు ఆఫీసర్ని బుట్టలో వేసుకోవటం అది చాలా కష్టమూ ఖరీదూ అయిన పని నెగ్గుకొచ్చారంటే ప్రమోషన్ ఖాయం!


— ఈ విషయాలన్నీ మా మూర్తి చెబుతోంటే విని ఆశ్చర్యపోయాను 'ఏమిటీ మనుషులు!' అనిపించింది!

'మీరు యివాళ్ళ అమ్మగార్ని పిలవాలనుకుంటున్నారాండీ?' మూర్తి ప్రశ్న నాలో వైరాగ్యం చింది.

'ఛీ ఛీ-డోంట్‌టాక్ నాన్సెన్స్.' నేను చేసిన ఆ ఛీత్కారాన్ని చూచి స్తబ్దుడయ్యాడు

* * *

మరువాడు ఆఫీసర్ని సాగనంపే టప్పుడు స్టేషన్‌లో ఆయన వెంట ఉన్న సామాను చూచి చకితుణ్ణయాను. ఒత్తాయిపళ్ళబుట్టలు. మామిడిపళ్ల బుట్టలు. బరువుగా వున్న గోతాములు. పవర్ స్టాండ్స్. పేము కుర్చీలు. పెద్ద రేడియో. ఇంకా



సంక్రాంతి రంగవల్లులు

గొట్టిపాటి లీలావతి

ఏవేవో! కంట్రాక్టర్ సూరయ్య ఆఫీసర్ చిన్న కొడుకుని ఎత్తుకుని నిలబడి ఉన్నాడు. ఆ అబ్బాయి చేతిలో చిన్న ట్రాన్సిస్టర్ పాటలు పాడుతోంది. అది అమర్య సూరయ్య కొడుకు ఫారిన్ నుండి వస్తూ తెచ్చినది. తర్వాత తెలిసింది సూరయ్య కొడుకు ఫారిన్ ఎలా వెళ్లాడో అందుకే సూరయ్య ఘరానా ప్రెజంటేషన్స్ యిచ్చాడు.' అనుకున్నాను.

* * *

తర్వాత మూర్తి అన్ని విషయాలూ చెప్పాడు. ఆఫీసర్ బాగా లంచాలు - వస్తురూపంలో డబ్బు రూపంలోకూడా- తీస్తాడట! అలా లంచాలిచ్చి ఆయన ద్వారా వాటికి మూడింతలు మళ్ళీరాబట్టు కుంటారట యిచ్చినవాళ్లు ఆయన ఎప్పుడొచ్చినా ఆయన వెంట బండెడు సామాను వెడుతుందట.

...రంగయ్యనైతే నా క్రింది ఉద్యోగి కాబట్టి నేను రిపోర్టు రాసి తీసేయించాను. కానీ నాపై ఆఫీసర్ని ఎవరు పరీక్షిస్తారు? వీడు పాపం కూటికిలేని వాడు. ఏదో కక్కుర్తిపడి నాలుగు రూపాయలకు చెయ్యిజాపాడు. అది చూచిన నేను సహించలేక పోయాను.

వాడి జీవనాధారాన్ని తొలగించి వేశాను. వాడి గంపెడు సంసారం దారిద్ర్యంతో అలమటిస్తున్న దని విని నేను కుములుతున్నాను.

కానీ ఇప్పుడో? వేలకువేలు జీతం పుచ్చు కుంటున్న ఉద్యోగి సిగ్గుగా ఇలా లంచాలు తీసు కుంటూంటే దానికంతటా ప్రోత్సాహం ~~ఇస్తున్నారు~~.

ఆ విధంగా ఆయన్ని సంతోషపరచకపోతే నా ఉద్యోగం ఏమవుతుందో? అన్న సందేహంకూడ నాలో ఏమూలో తారట్లాడుతున్నది.

దీనికేమిటి పరిష్కారమార్గం? ఈ అవినీతిని సమూలంగా నాశనంచేసే సాహసి ఎవరు?

ఎవరు? ఎవరూ ఉండరు

ఎవరికివారు తమ పదవికి ఎక్కడ భద్రత లేకపోతుందో అని జాగ్రత్త పడుతున్నారు.

మూర్తి ప్రమోషన్‌కోసం ఆఫీసర్ని కాకా పడు తున్నాడు. సూరయ్య లక్ష లార్జించటంకోసం ఆఫీసర్ని మేపుతున్నాడు.

గోవును చంపి చెప్పులు దానం చేసినట్లు ఆ అన్యాయపు సొమ్ము విరాళా లిస్తున్నాడు. అక్కడా మళ్ళీ పేపర్లో పేరు పడుతుందనీ ఎమ్మెల్యే సీటు దొరుకుతుందనీ ...

ఏమిటిలా మారిపోయింది దేశం? ఛీ ...

నా ఆలోచనలు విన్న భవాని నవ్వింది. "మీ ఆలోచనలు నాకుతెలుసు! రంగయ్యనిగూర్చి మీరు బాధపడుతున్నారు. వాడు తిండికి లేక బాధపడు తున్నాట్ట వెంటనే వాడికేదైనా జీవనోపాధిచూపిం చండి. మిమ్మల్ని చూడ్డానికే వాడికి జంకుగా వుందట! మీరే పిలిపించి వాడికేదైనా సహాయం చేయండి ..."

భవాని సలహా నాకు నచ్చింది. వాణ్ణి మరునాటి రోజు పిలిపించి ఏదైనా పని చూపించాలి అనుకున్న తర్వాత నా మనస్సు కాస్త ప్రశాంతత చిక్కింది.

మరునాటి ఉదయం పేపరు చదువుతుండగా 'ఉన్నోన్నత ఉద్యోగాల' లిస్టులో మా ఆఫీసర్‌గారి పేరు కనబడింది.

ఆయనకి ప్రమోషన్ వచ్చింది ...

మరొకచోట సూరయ్య కొడుకు ఫొటో!

దానిక్రింద అతడు ఫారిన్ రెండోసారి వెడు తున్నట్లు వివరాలు!

కోపంతో పేపరు విసిరి కొట్టాను

భవానీ నవ్వి పేపరు జాగ్రత్తగా మడిచిపెట్టింది పేపరేం చేసిందడీ? అంటూ

ఆఫీస్‌కి వెళ్ళేక బంట్రోతు తపాలు తెచ్చి పెట్టేడు

ఏమిటోయ్ విశేషాలు?' టపాచూస్తూ యదా లాపంగా ప్రశ్నించాను.

'రంగయ్య ... బాబూ ... వాడు నసుగు తున్నాడు.

"ఓహో రంగయ్య వచ్చాడా? రమ్మను. రమ్మను! అతనికోసం కబురు పంపాలనుకున్నా నిందాక." గవర్నమెంట్ నుండి వచ్చిన ఆ కవరు చింపుతూ అన్నాను.

'రంగయ్య రాలేడండీ రాడు. వాడు. శాశ్వ తంగా వెళ్ళిపోయాడు బాబూ ఈ లోకం నుండి; బావిలో పడి ప్రాణం తీసుకున్నాడు పాపిష్టివాడు. పెండ్లాం బిడ్డల్ని కూడ తోయలేకపోయాడు. వాళ్లా వస్తే అసలు సమస్యలే వుండకపోయేవి'

ముఖానికి గుడ్డ అడ్డం పెట్టుకుని ఏడుస్తూ. రామయ్య చెబుతున్నాడు.

నేను నిర్ఘాంతపోయాను

రంగయ్య చచ్చిపోయాడా?

ఆలోచనలు బుర్రలో కోలాటం చేస్తుండగానే అలవాటు ప్రకారం కళ్లు లెటర్‌ను చదువుతున్నాయి సరిగా అర్థం కాలేదు. మళ్ళీ చదివాను అందులో విషయం యిది—.

— నీ ప్రవర్తన బాగాలేదని తెలియవచ్చింది. ప్రభుత్వం నీ మీద క్రమశిక్షణచర్య ఎందుకు తీసు కోకూడదో తెలియచేయవలసింది —'

అది నాకు వచ్చిన మెమో ... గవర్నమెంటు నా నుండి సంజాయిషీ కోరుతున్నది.

నేనేం తప్పు చేశాను? అంతరాత్మ ప్రశ్నిం చింది. ఇది రంగయ్యను ఉద్యోగంనుండి తీసివేసి నందుకు శిక్ష?

లేక ఆఫీసర్‌కు లంచాలివ్వనందుకా? ఏమిటో మరి నాకి నాటికి అర్థంకాలేదు. భవాని సలహాపై ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాక, మా పల్లెటూరు చేరుకున్నాను. నన్నుచూచి మా పుడమితల్లి నవ్వింది. ఆప్యాయంగా చేరదీసింది అవునుమరి! ఆమెను నమ్మినవారు మోసపోరు.

మూర్తికి ప్రమోషన్ వచ్చి నా ప్లేస్‌లో నియ మించబడ్డాడని ఇటీవలే తెలిసింది.

★

